

కాటారం : గులాబీ జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



భూపాలపల్లిలో బైక్ ర్యాలీ



వెంకటాపురం(నూగూరు) : వాహనంపై కేసీఆర్ జెండాతో వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గుబాళించిన గులాబీ జెండా

- ఊరూరా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం
- జెండాలు ఎగురవేసి, సభకు బయలు దేరిన శ్రేణులు
- భూపాలపల్లి జిల్లా నుంచి 23వేలు, ములుగు జిల్లా నుంచి 10వేల మంది తరలింపు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పార్టీ నాయకులు

జయశంకర్ భూపాలపల్లి(నమస్తే తెలంగాణ)కృష్ణకాలనీ/భూపాలపల్లి రూరల్/గణపురం/రేగొండ/ కాటారం/మహదేవపూర్/ టేకుమట్ల/చిట్యాల/ మొగుళ్లపల్లి, ఏప్రిల్ 27 : ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి గులాబీ దండు బయలెల్లింది. జిల్లాలోని 12 మండలాల నుండి సుమారు 23వేల మంది సభకు తరలివెళ్లారు. ఇందుకోసం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి , మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భూపాలపల్లి నియోజకవర్గం నుంచి 20వేలు, మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి 3 వేల మంది సభకు పయనమయ్యారు. జనం కోసం ప్రత్యేంగా బస్సులను ఏర్పాటు చేయగా గ్రామ గ్రామాన స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నుంచి నాలుగు బస్సుల్లో గని కార్మికులు సభకు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంటరమణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పట్టణంలోని అన్ని వార్డుల్లో గులాబీ జెండాలు ఎగురవేశారు. తెలంగాణ జాగృతి నేతలు జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్, బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం ఎదుట పటాకులు కాల్చారు. గణపురంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు. అలాగే, గాంధీ నగర్‌లో మామిడి రమేశ్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. అనంతరం మండలం నుంచి వివిధ వాహనాల్లో సుమారు 2వేల మంది సభకు తరలివెళ్లారు.



టీబీజీకేఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న బడితల సమ్మయ్య

రేగొండ, గోరుకొత్తపల్లి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాలు ఆవిష్కరించి, మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, జిల్లా నాయకుడు విద్యాసాగర్ రెడ్డి, భిక్షపతి, మహేందర్ ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల నుంచి రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్లారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అటు పెద్దపల్లి జిల్లా నుంచి వచ్చే వాహనాలు సైతం కాటారం మీదుగానే ఎల్కతుర్తికి వెళ్లాల్సి రాగా, కాటారం మండల కేంద్రం గారెపల్లి జన సందోహంతో నిండిపోయింది. ఆర్టీసీ బస్సులు కాటారం మీదుగా ఒకటెనుక ఒకటి వెళ్లడం చూసి ప్రజలంతా మేడారం జాతరను గుర్తు చేసుకున్నారు. మహదేవపూర్ మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు సభకు తరలివెళ్లారు. ముందుగా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను అవిష్కరించారు. మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు, మంథని నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మండల అధ్యక్షురాలు ఒడేటీ స్వప్నా మల్లారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు. టేకుమట్ల మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు రవి జెండాను ఎగరవేశారు. చిట్యాల మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ తదితరులు పాల్గొన్నారు. మొగుళ్లపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు బలుగురి తిరుపతిరావు, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడారి రమేశ్ తదితరుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి, సభకు తరలివెళ్లారు.

### ములుగు జిల్లాలో..

ములుగురూరల్/గోవిందరావుపేట/వెంకటాపురం(నూగూరు)/వెంకటాపూర్/కన్నాయిగూడెం : ములుగు జిల్లా నుంచి సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో పార్టీ జెండాను నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఆవిష్కరించారు. అలాగే, గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వాహనాల్లో సభకు బయలుదేరి వెళ్లారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేశ్‌రెడ్డి, పాలెపు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, వెంకటాపూర్(నూగూరు) మండలంలో పార్టీ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, నాయకులు గూడవర్తి నర్సింహామూర్తి, వెల్పూరి లక్ష్మీనారాయణ, దర్రా దామోదర్, ముడుంబా శ్రీను, జాగర శాంతమూర్తి, శివాజీ, సత్యనారాయణ, వివేక్, నరేశ్ ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లారు. అలాగే, వెంకటాపూర్‌లో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ గై రుద్రమాదేవి, సీనియర్ నాయకుడు మల్క రమేశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సభకు వెళ్లారు. కన్నాయిగూడెంలో పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బల సమ్మయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండలం నుంచి 500 మందిపైగా సభకు తరలివెళ్లినట్లు మండల మాజీ అధ్యక్షుడు అలెం ప్రభాకర్ తెలిపారు. అలాగే, గోవిందరావుపేట, ఏటూరునాగారం మండలాల నుంచి సభకు బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యంలో తరలివెళ్లారు.



భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో గులాబీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న గండ్ర దంపతులు

## ప్రజల గుండె చప్పుడు గులాబీ జెండా

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

కృష్ణకాలనీ/భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 27 : తెలంగాణ ప్రజల గుండె చప్పుడు గులాబీ జెండా అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. తెలంగాణ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19, 30 వార్డులతోపాటు, కూరగాయల మార్కెట్ ఆవరణలో గులాబీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సీమాంధ్ర పాలకులు తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని చూసి, సహించలేక మహానాయకుడు కేసీఆర్ తన సారథ్యంలో 2001లో పార్టీని పెట్టారన్నారు. ఈ 25ఏండ్ల కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని బీఆర్ఎస్ నిలిచిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి అన్ని వర్గాల ప్రజలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. జిల్లా పునర్విభజనలో భాగంగా భూపాలపల్లిని జిల్లా చేశారన్నారు. దీంతో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు, మెడికల్ కళాశాల, ఆయుష్ కాలేజీ, 100 పడకల దవాఖాన సైతం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ఇచ్చి, తెలంగాణ ప్రజలను నిండా ముంచిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనను చూసి ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. అలాగే, బీఆర్ఎస్ కార్యాలయంలో గండ్ర వెంకటరమణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రజతోత్సవ సభకు గులాబీ ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక అదే రోజు జాబ్ మేళాను ఏర్పాటు చేశారన్నారు. మొదట 26వ తేదీన మెగాజాబ్ మేళా ఉంటుందని చెప్పి సభకు వస్తున్న జనాదరణను చూసి, వెంటనే కుట్ర పన్ని అదే తేదీకి మార్చారన్నారు. ఇందులో భాగంగానే తాము మాట్లాడుకున్న బస్సులను సైతం రాకుండా ఆడ్డుకొన్నారని ఆరోపించారు. అలాగే, భూపాలపల్లి పట్టణంలోని 14వ వార్డు జంగేడు, 16వ వార్డు రాంనగర్‌లో కూడా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

### రేవంత్‌రెడ్డి పాలనను ఛీ కొడుతున్నారు : గండ్ర జ్యోతి

సీఎం రేవంత్ రెడ్డి పాలనను రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారనీ బీఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గండ్ర దంపతులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసమే పుట్టి, ఉద్యమించిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ కళ్లేపు రఘుపతిరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు బీబీచారి, బండారి రవి, కరీం, మాడ హరీశ్‌రెడ్డి, మామిడి కుమార్, గుమ్మడి భాగ్యలక్ష్మి, బుర్ర సదానందం, తిరుపతి, రాజు, మందల రవీందర్‌రెడ్డి, దేవేందర్, శ్రీనివాస్, ప్రవీణ్, కుమార్‌రెడ్డి, శ్రీకాంత్ పటేల్, ముంజంపెల్లి మురళీధర్, దార పూలమ్మ, సతీష్, బాలరాజు పాల్గొన్నారు.



కాటారం : శంకరాంపల్లిలో వడ్ల కుప్పలపై పరదాలు కప్పిన రైతులు

## అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

కాటారం, ఏప్రిల్ 27 : మండలంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షంతో అన్నదాతలు ఆందోళన చెందారు. రేగులగూడెం, ధన్వాడ, శంకరంపల్లి, దేవరాంపల్లి, గంగారం, కాటారం, గారెపల్లి, చింతకాని తదితర గ్రామాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఆరబోయగా వర్షానికి తడిసే పరిస్థితి తలెత్తింది. దీంతో రైతులు వడ్లు తడవకుండా కుప్పలు చేసి వాటిపై పరదాలు కప్పడానికి తిప్పలు పడ్డారు. కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం కొంత మేర తడిసిముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం మోస్తారు వర్షం కురిసింది. దీంతో వరి కోతలు కోసి ఆరబోసిన పలువురి రైతుల ధాన్యం, కల్లంలో ఉన్న మిర్చి తడిసి ముద్దయింది. వరి కోతలు ఇంకా పూర్తికాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిహారం అందించాలని కోరుతున్నారు.

### భూపాలపల్లి జిల్లాలో 4.2 మి.మీ వర్షపాతం

భూపాలపల్లి రూరల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివారం ఉదయం 8 గంటల వరకు 4.2 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జిల్లా పరిధిలోని మహదేవ్‌పూర్ మండలంలో 14.6 మి.మీ, పలిమెలలో 4.2, కాటారంలో 2, మల్హర్‌రావులో 1.2, చిట్యాలలో 0.6 , మొగుళ్లపల్లిలో 1.2, రేగొండలో 12.2, గణపురం, భూపాలపల్లి మండలాల్లో 5.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వివరించారు.

## ఇద్దరు కార్యదర్శుల సస్పెన్షన్



తడుక శ్రీనివాస్, దామోదర్

వెంకటాపూర్, ఏప్రిల్ 27 : మండలంలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ సస్పెండ్ చేశారు. వెంకటాపూర్ పంచాయతీ కార్యదర్శి దామోదర్, రామంజాపూర్ పంచాయతీ కార్యదర్శి తడుక శ్రీనివాస్ గ్రామంలో మరణించిన వారి పింఛన్లను ఏడాది నుంచి పోస్టల్ బీపీఎంతో కుమ్మక్కై డ్రా చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో వారిని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గతంలో కూడా అవకతవకలకు పాల్పడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## ఏఐటీయూసీ ఆర్టిజన్ యూనియన్ రాష్ట్ర కార్య వర్గంలోకి మహేందర్ రెడ్డి



మహేందర్‌రెడ్డి

గణపురం, ఏప్రిల్ 27: మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కేటీపీపీలో ఆర్టిజన్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్న కుంట మహేందర్ రెడ్డిని ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఆర్టిజన్ యూనియన్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుంట మహేందర్‌రెడ్డి తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కశ్మీర్ మృతులకు నివాళి

ఏటూరునాగారం, ఏప్రిల్ 27 : కశ్మీర్‌లోని పహల్గాం మృతులకు మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పర్యాటకులపై దాడి చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో పాస్టర్ రేవ్ బిజ్జు జఫాసింగ్, ముత్తయ్య, అశోక్, నర్సింహారావు, జ్యోతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కాటారం, ఏప్రిల్ 27 : మండలకేంద్రంలోని కాటారం-భూపాలపల్లి మార్గంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయాలపాలయ్యారు. స్థానికుల ప్రకారం.. మహారాష్ట్రలోని అంకిషా గ్రామానికి చెందిన బానయ్య భూపాలపల్లి వైపు నుంచి బైక్‌పై కాటారం వైపు వస్తున్నాడు. మండలకేంద్రానికి రాగానే బొలెరో వాహనం ఢీకొనడంతో బానయ్య కాలు విరిగి గాయమైంది. స్థానికులు 108 అంబులెన్స్‌లో భూపాలపల్లి వంద పడకల దవాఖానకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

## ధాన్యం కొనుగోలు సమస్యలపై టోల్‌ఫ్రీ నంబర్

ములుగురూరల్, ఏప్రిల్ 27 : ధాన్యం కొనుగోలులో సమస్యలపై జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ టీ ఎస్ దివాకర ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే 9347416178 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. రోజు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మొగుళ్లపల్లి, ఏప్రిల్27 : మండలంలోని పిడిసిల్ల ఉన్నత పాఠశాలలో 2005-06లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. మిత్రులంతా యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆడిపాడి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తగిన నీడ లేకపోవడంతో చిన్న చెట్ల కింద తలపై చున్నీలు కప్పుకుని నిలబడిన నిరుద్యోగులు

## పోలీస్ బందోబస్తుతో జాబ్ మేళా

**సౌకర్యాలు లేక అవస్థలు పడిన నిరుద్యోగులు**

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 27 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పోలీస్ బందోబస్తుతో మెగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో నిరుద్యోగులు హాజరుకావడంతో ఏర్పాటు సరిపోక అవస్థలు పడ్డారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులకు క్రమ పద్ధతిలో టోకెన్ నెంబర్లు ఇవ్వకపోవడంతో గంటల తరబడి క్యూలో ఇంటర్వ్యూ కోసం నిలబడాల్సి వచ్చింది. నీడ సౌకర్యం లేక పోవడంతో తలపై చున్నీలు, దస్తీలు కప్పుకున్నారు. కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 80 కి పైగా వివిధ కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయితా ప్రకాశ్‌రెడ్డి, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్

- ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి, బడే నాగజ్యోతి
- జిల్లా నుంచి సభకు తరలిన 10వేల మంది



ములుగులో జెండా ఆవిష్కరిస్తున్న కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, నాగజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు

ములుగు, ఏప్రిల్27(నమస్తేతెలంగాణ)/ మంగపేట/ఏటూరునాగారం : తెలంగాణ కోసమే బీఆర్ఎస్ పార్టీ పుట్టిందని, 25 ఏళ్ల అయిన సందర్భంగా ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ మహాసభకు ములు గు జిల్లా నుంచి 10వేల మంది కార్యకర్తలు తరలివెళ్లినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనర్సింహారావు, నియోజక వర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. పార్టీ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివా రం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ములుగు నియోజకవర్గంలోని 7 మండలాలతో పాటు భద్రాచలం నియోజకవర్గంలోని రెండు మండలాల నుంచి అంచనాలకు మించి కార్యకర్తలు, ప్రజలు సభకు హాజరయ్యేందుకు ముందుకు వచ్చారన్నారు. అలాగే, ములుగు నియోజకవర్గానికి చెందిన మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గంగారం మండలాల నుండి సైతం కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు హాజరైనట్లు తెలిపారు. అలాగే, మంగపేట మండలంలోని కమలాపురంలో అమరవీరుల స్తూపం వద్ద, ఏటూరునాగారం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఎల్కతుర్తిలో జరిగిన సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్, పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేశ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, నాయకులు అజ్మీరా ధరమ్‌సింగ్, తాటి కృష్ణ, వెల్పూరి సత్యనారాయణరావు, గడ్డమీది భాస్కర్, మంగపేటలో మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, పప్పు వెంకట్‌రెడ్డి, తాటి కృష్ణ, రాజేందర్, పబ్బోజు సత్యనారాయణచారి, కొమరం ధనలక్ష్మి, బుట్టో, నూనె లింగయ్య, అయూబ్, శ్రీనివాసచారి, వసురాంనాయక్, లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, పగడాల వెంకట్‌రెడ్డి, కోరెం సంతోష్, తిరుపతి, అర్జున్, లక్ష్మి, పార్వతి, ఏటూరునాగారంలో మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, తాడూరి రఘు, భోజారావు, చంద్రబాబు, నూతి రమేశ్, కూనూరు అశోక్, పల్ల రఘు, కాళ్ల రామకృష్ణ, దొడ్డ కృష్ణ, గండపెల్లి నర్సయ్య, అంతటి నాగరాజు, తూరం పద్మ, బండి లక్ష్మి, ఈసం స్వరూప, వావిలాల పోచయ్య, డీ శ్రీరాం పాల్గొన్నారు.



గోవిందరావుపేట : చల్వాయిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



వెంకటాపూర్ : జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619

NTW-6586

**సమ్మర్ స్పెషల్ ఆఫర్**

★ శ్రీశైలి బ్యూటీ పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.

NTW-15698

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

### కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్నాం..



మహదేవపూర్ : నాడు కేసీఆర్ సార్ పాలనలో రైతులం చాలా సంతోషంగా వ్యవసాయం చేసుకొని బతికినం. ఎన్నో యేండ్లుగా పడ్డ రైతుల కష్టాలను అర్థం చేసుకున్న కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బంది పడాల్సి వస్తోంది. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.

*-రత్న రాజయ్య, రైతు, సూరారం*

### రేవంత్ రెడ్డిని నమ్మి మోసపోయాం..



గణపురం : మనసున్న మారాజు కేసీఆర్ సార్.. మేం గొల్లకురుమలం. మాకు గొర్రెలు ఇచ్చి ప్రోత్సహించిన ఆయనను మరిచే ప్రసక్తే లేదు. బట్టెబాజ్ రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేసిండు. గ్యారెంటీల పేరుతో మమ్మల్ని నయవంచన చేసిండు. ఎవరో చెప్పినట్లు ఇంటికైనా మంటికైనా మనోడే కావాలన్న సామెత ఇప్పుడు గుర్తుకువచ్చింది. పదేళ్ల కాలంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలి. వచ్చేదాకా నిద్రపోం. ఎవ్వరినీ నిద్రపోనివ్వం.

*- తొట్ల రాజగొల్ల, నగరంపల్లి*

### రోజూ కేసీఆర్ గుర్తుకు వస్తుండు



టేకుమట్ల : కేసీఆర్ పాలనలో పెట్టుబడికి రైతు బంధు వేసి నిరంతరం కరెంటు, నీటి సౌకర్యం ఉండేది. అప్పుడు ఎంతో సంతోషంగా వ్యవసాయం చేసినం. కానీ, ఈ ఏడాది చలివాగు, మానేరు వాగులకు నీరు రాక ఎండిపోయి, బావుల్లో నీరు అడుగంటిపోయింది. పొలానికి సరిపడా నీరు పెట్టలేక నానా గోసలు పడుతున్నాం. నా 4.7ఎకరాల భూమికి రెండేళ్లుగా రైతు బంధు కూడా రావడం లేదు. చేన్లకు పోయి పనులు చేస్తుంటే రోజూ కేసీఆర్ సార్ గుర్తుకు వస్తుండు. ఆయన విలువ ఏంటో ఇప్పుడు అర్థమైంది. అడ్డగోలు హామీలకు ఆశపడితే అసలుకే మోసం వచ్చింది.

*- మంచాల రాజు, రైతు, రామకృష్ణాపూర్(వీ)*



గణపురం మండలం బుద్ధారంలో..



టేకుమట్ల : బస్సులో వెళ్తున్న శ్రేణులు



రేగొండ : మండల కేంద్రంలో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మొగుళ్లపల్లి : బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు



కన్నాయిగూడెం : బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న సమ్మయ్య, నాయకులు

### మళ్లీ కేసీఆర్ రావాలే



ఏటూరునాగారం : ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను దించాల్సిందే. హామీలు కరెక్టుగా అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమైండు. ప్రజలను మోసం చేసిండు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంది. ఇచ్చిన హామీలు అమలు చేయడంతో రాష్ట్రం సుభిక్షంగా ఉంది. హామీలు ఇవ్వకుండానే కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి తెచ్చారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి కంకణం కట్టుకుని పనిచేస్తాం.

*- తూరం పద్మ, ఏటూరునాగారం*



భూపాలపల్లి రూరల్ : బహిరంగ సభకు పోతున్న గొర్లవేడు గ్రామస్తులు



మహదేవపూర్ : సభకు వెళ్తున్న బీఆర్ఎస్ మహిళా నాయకులు,కార్యకర్తలు



చిట్యాల : బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్



మంగపేట : సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



ఏటూరునాగారం : బహిరంగ సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



ములుగు రూరల్ : కాసిందేవిపేటలో జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు